సమరయోధుల ఆశయ సాధనకు కృషిచేయాలి

ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి


పెనమలూరులో సమరయోధులకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

పెనమలూరు: దేశ స్వాతంత్య్రం కోసం సమర యోధులు చేసిన త్యాగాలు ఎన్నటికీ మరువరాదని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. పెనమలూరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్య్ర దిన వేడుకలు, నాభూమి–నాదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తొలుత ఎమ్మెల్యే పార్థసారథి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేడీసీసీబీ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, ఎంపీడీఓ సునీతాశర్మ, ఏవో లోయ శివశంకర్, సర్పంచులు లింగాల భాస్కరరావు, కాకర్ల వెంకటరత్నం, సంగెపు శ్రీనివాసరావు, డైరెక్టర్ సుష్మా తదితరులు పాల్గొన్నారు.

తాడిగడపను ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

రాష్ట్రంలోనే తాడిగడప మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతామని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. స్వాతంత్య్ర దిన వేడుకల సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే పార్థసారథి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపాలిటీలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రోత్సాహక సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ ఎస్.ప్రకాశరావు, అసిస్టెంట్ కమిషనర్ అవినేష్, ఏఎంసీ చైర్‌పర్సన్ నీనావత్ చిన్ని, డైరెక్టర్ ఆకునూరు మాణిక్యం, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకుడు బొప్పన భవకుమార్, వివిధ కార్పొరేషన్‌ల డైరెక్టర్లు నక్కా శ్రీనివాసరావు, ఈడే చాముండేశ్వరి పాల్గొన్నారు. పెనమలూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కట్టా వెంకటశివయ్య, పీహెచ్‌సీలో వైద్యాధికారి బిజిలీ శ్రీనివాసరావు, గోసాలలో సర్పంచి సంగెపు శ్రీనివాసరావు, కానూరులో వైఎస్సార్ సీపీ నేత సిద్ధిక్ ఆధ్వర్యంలో మైనారిటీలు స్వాతంత్య్ర దిన వేడుకలు నిర్వహించారు. కానూరు మాతృహృదయ్ స్వచ్ఛంద సేవాసంఘం, అశోక్ జిమ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని సీఐ ఎం.కిషోర్‌బాబు ప్రారంభించారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

రామవరప్పాడు: రామవరప్పాడు సర్పంచ్ వరి శ్రీదేవి, ప్రసాదంపాడు సర్పంచ్ సర్నాల గంగారత్నం, ఎనికేపాడు సర్పంచ్ రాచమళ్ల పూర్ణచంద్రరావు, నిడమానూరు సర్పంచ్ శీలం రంగారావు, గూడవల్లి సర్పంచ్ కొలుసు సముద్రవేణి ఆయా పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. రామవరప్పాడు, నిడమానూరు జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాలల్లో ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి, జెడ్పీటీసీ కాకర్లమూడి సువర్ణరాజు పాల్గొన్నారు.

ఉంగుటూరు: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వైస్ ఎంపీపీ వీరంకి కుసుమ జాతీయ జెండాను ఎగరేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వనజాక్షి, ఆత్కూరు, ఉంగుటూరు పోలీస్ స్టేషన్ల వద్ద ఎస్ఐలు సూర్యశ్రీనివాస్, జి.రాజు జెండా ఎగురవేశారు.

హనుమాన్‌జంక్షన్ రూరల్: హనుమాన్‌జంక్షన్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ అల్లు నవీన్ నరసింహమూర్తి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఏడీఎల్ జనార్దన్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జెండా వందనం చేశారు. బాపులపాడు జెడ్పీహైస్కూల్లో ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్ నక్కా గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు గంగాభవాని, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, సర్పంచ్ సరిపల్లి కమలాబాయి, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ సుంకర సుభాష్‌చంద్రబోస్ హాజరయ్యారు. సాయి గౌతమ్ స్కూల్ విద్యార్థులు తిరంగా ర్యాలీ నిర్వహించారు. రేమల్లె జెడ్పీ హైస్కూల్‌లో వైఎస్సార్ సీపీ మండల మాజీ అధ్యక్షుడు యనమదల సాంబశివరావు రూ.25 వేలు విలువ చేసే స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలను అందించారు. రంగన్నగూడెం ఎంపీయూపీ స్కూల్‌కు పీఏసీఎస్ మాజీ చైర్మన్ కసుకుర్తి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు పుసులూరి లక్ష్మీనారాయణలు 10 జాతీయ నాయకుల చిత్రపటాలను బహూకరించారు. వీరవల్లిలో జరిగిన వేడుకల్లో ఎస్ఐ చిరంజీవి, సర్పంచ్ పిల్లా అనిత, ఎంపీటీసీ సభ్యురాలు నిర్మల పాల్గొన్నారు.

విజయవాడరూరల్‌లో...

విజయవాడరూరల్: మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో రూరల్ మండల పరిషత్ అధ్యక్షురాలు చెన్ను ప్రసన్నకుమారి, వైస్ ఎంపీపీ వేమూరి సురేష్, జెడ్పీటీసీ కె.సువర్ణరాజు, కోఆప్షన్ అల్తాఫ్, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. నున్న పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి కాటూరి సరళశ్రీనివాస్, సొసైటీ వద్ద చైర్మన్ పోలారెడ్డి ప్రభాకర్ రెడ్డి,పాలకేంద్రం వద్ద అధ్యక్షుడు బొంతు శ్రీనివాసరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. పాతపాడులో సర్పంచి దేవగిరి సుజాత, పి.నైనవరంలో సర్పంచి బట్ట సోమయ్య జెండా ఎగరవేశారు. అంబాపురం గ్రామ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహం వద్ద జాతీయ పతాకాన్ని మాజీ ఎంపీపీ తోడేటి రూబేన్ ఎగురవేశారు.

కంకిపాడులో పంద్రాగస్టు వేడుకలు


కంకిపాడు పీఏసీఎస్ కార్యాలయంలో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి


విజయవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ,అధికారులు

కంకిపాడు: మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం పంద్రాగస్టు వేడుకలు నిర్వహించారు. కంకిపాడు మండల పరిషత్ కార్యాలయం, పీఏసీఎస్ సొసైటీ, ఉప్పలూరు జగనన్న లే అవుట్‌లలో ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని పలు జెడ్పీ పాఠశాలల్లో జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు జెండా ఎగురవేశారు. కంకిపాడు ఏఎంసీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఏఎంసీ చైర్మన్ నేనావత్తు చిన్ని, వైస్ చైర్మన్ మాదు వసంతరావు, మాజీ చైర్మన్ మద్దాలి రామచంద్రరావు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ రామినేని రమాదేవి పాల్గొన్నారు. కంకిపాడు పంచాయతీ వద్ద నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, సర్పంచ్ బాకీ రమణ, ఉపసర్పంచ్ రాచూరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. ఈడుపుగల్లు నలంద విద్యానికేతన్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఉయ్యూరులో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ఉయ్యూరు: ఉయ్యూరు పబ్లిక్ స్కూల్‌లో జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య మనవరాలు పింగళి సుశీల హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మున్సిపల్ చైర్మన్ వల్లభనేని నాని, తాడంకి సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, కో ఆప్షన్ సభ్యుడు షేక్ ఖలీల్, లయన్స్ ప్రతినిధులు, పలువురు ప్రముఖులు పింగళి సుశీలను ఘనంగా సత్కరించారు. పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్డీఓ విజయ్‌కుమార్, తహసీల్దార్ మస్తాన్, ఎంపీడీఓ విమాదేవి, టౌన్ ఎస్ఐ వీరప్రసాద్, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ వల్లభనేని నాని, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాలు ఎగురవేశారు.

వైఎస్సార్ సీపీతో సామాజిక న్యాయం

పెనమలూరు: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో సామాజిక న్యాయం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని పెనమలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకుడు బొప్పన భవకుమార్ అన్నారు. స్వాతంత్య్ర దిన వేడుకల్లో భాగంగా కానూరులోని పెనమలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ ఈడే చాముండేశ్వరి, వైఎస్సార్ సీపీ నేతలు వేమూరి బాలకృష్ణ, తాళ్ల నరేంద్ర, సిద్దిక్, ఖాదర్, పటాన్ అహ్మద్, విజయరమేష్, లతీఫ్, క్రిస్టోఫర్ తదితరులు పాల్గొన్నారు.

గన్నవరంలో...


గన్నవరం: స్థానిక ఎమ్మెల్యే వంశీ కార్యాలయంలో ఏఎంసీ చైర్‌పర్సన్ రామిశెట్టి అంజనీకుమారి జెండా ఎగురవేశారు. ఎంపీపీ అనగాని రవి, వ్యవసాయ సలహా మండలి ,ఛైర్మన్ కాసరనేని గోపాలరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ. గౌసాని, వైస్ ఎంపీపీ కాలగడ్డ శివనాగరాజకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు పడమట సురేష్ తదితరులు పాల్గొన్నారు. కేసరపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం, జెడ్పీ హైస్కూల్‌లో సర్పంచి చేబ్రోలు లక్ష్మీమౌనిక జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

• స్థానిక వీఎస్. సెయింట్‌జాన్స్ హైస్కూల్‌లో జాతీయ పతాకాన్ని లెఫ్టినెంట్ కల్నల్ డాక్టర్ సంజాయ్ జాదవ్ ఎగరవేశారు. స్థానిక ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ వినోద్ జెండా ఎగురవేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ పి. కనకారావు, నారాయణ స్కూల్‌లో సీఆర్పీఎఫ్ చీఫ్ కమాండర్ రమాకాంత పాండా జాతీయ జెండాను ఎగరవేశారు.

గన్నవరం రూరల్: వీరపనేనిగూడెం గణేష్ యూపీ స్కూల్‌లో ప్రిన్సిపాల్ ఆనంద్‌సాగర్, చిన అవుటపల్లి డాక్టర్ సి.శోభనాద్రి నర్సింగ్ స్కూల్ అండ్ కాలేజ్ ఆవరణలో ప్రిన్సిపాల్ జె.వందన, గోపవరపుగూడెం ఎంపీపీ పాఠశాలలో సర్పంచ్ నల్లూరు వెంకటేశ్వరరావు జాతీయ జెండా ఎగురవేశారు. హెచ్ఎం చంద్రం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆగిరిపల్లి విజయలక్ష్మి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఎండి పాలడుగు శ్రీనివాసరావు అందజేసిన 150 మీటర్ల జాతీయ జెండాతో ముస్తాబాద జెడ్పీహైస్కూల్ విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎం ఎంవి సుబ్బారావు, పాఠశాలఎస్ఎంసీ చైర్మన్ కందుల రాజేష్ కుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. సర్పంచ్ రాధాకృష్ణ, ఎంపీటీసీలు భాగ్యరాజ్, మున్ని తదితరులు పాల్గొన్నారు. జక్కులనెక్కలంలో సర్పంచ్ మాకుల చిరంజీవి, తెంపల్లి పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ కొలుసు శిరీష, వీరపనేనిగూడెంలో సర్పంచ్ ఆరేపల్లి జేజమ్మ, చిక్కవరంలో సర్పంచ్ అన్నే లక్ష్మణరావు జాతీయ జెండాలు ఎగురవేశారు. కొండపావులూరు ఎన్‌డీఆర్ఎఫ్ ప్రాంగణంలో కమాండెంట్ జాహిద్ ఖాన్ జాతీయ పతాకం ఎగరేశారు. సూరంపల్లి జెడ్పీహైస్కూల్‌లో ఏఎంసీ చైర్మన్ ఈశ్వరరావు, గొల్లనపల్లి పంచాయతీ వద్ద సర్పంచ్ గణపవరపు శాంతి జెండా ఎగరేశారు.

న్యాయమూర్తిగా ప్రత్యేక గుర్తింపు సాధిస్తా

మోరంపూడి మహతి



హనుమాన్‌జంక్షన్ రూరల్: న్యాయమూర్తిగా ప్రత్యేక గుర్తింపు సాధిస్తానని మోరంపూడి మహతి తెలిపారు. సాధారణ రైతు కుటుంబానికి చెందిన తాను జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడం ఆనందంగా ఉందని మోరంపూడి మహతి అన్నారు. ఇటీవల ఏపీ హైకోర్టు విడుదల చేసిన జూనియర్ సివిల్ జడ్జి ఎంపిక ఫలితాల్లో ప్రతిభ చాటిన మహతి బాపులపాడు మండలం కాకులపాడుకు చెందిన ఆమె పెద్దమ్మ, పెద్దనాన్నలు సూరపనేని పద్మారాణి, రంగారావుల నివాసానికి మంగళవారం విచ్చేశారు. ఈ సందర్భంగా మహతి మాట్లాడుతూ సాధారణ రైతు కుటుంబానికి చెందిన తాను జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావటం ఆనందంగా ఉందన్నారు. అనంతరం జంక్షన్‌లోని అభయాంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

పేద విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పాటు

అల్లాపురం(గన్నవరం): పేద విద్యార్థుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని అల్లాపురం సర్పంచ్ డొక్కు సాంబశివవెంకన్నబాబు పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఆవుటపల్లి విమల్‌తో కలిసి సర్పంచి రూ. 13,500 విలువైన నోట్‌బుక్‌లు, పెన్నులు, పెన్సిళ్లు, పలు సామగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. తొలుత జెండా వందనం చేసి స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఉపసర్పంచ్ ఆవుటపల్లి శివప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు గొంతోటి ప్రశాంతి, వైఎస్సార్ సీపీ నేత బాలశౌరి, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

13 మంది మున్సిపల్ ఉద్యోగులకు ప్రతిభ అవార్డులు

పెనమలూరు: స్వాతంత్య్ర దిన వేడుకల సందర్భంగా కృష్ణాజిల్లా స్థాయిలో ప్రకటించిన అవార్డుల్లో తాడిగడప మున్సిపాలిటీలో పని చేస్తున్న 13 మంది ఉద్యోగులకు ప్రతిభ అవార్డులు లభించాయి. మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో ఇన్‌చార్జి మంత్రి ఆర్కే రోజా మున్సిపల్ ఉద్యోగులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అవార్డులు వచ్చిన వారిలో ఉద్యోగులు బి.మురళీగౌడ్, జీఎస్ ప్రకాష్, డి.కిరణ్, గణేష్‌కుమార్, జి.గంగాధరరామారావు, వీవీ మహంత్, ఎ.సత్యనారాయణ, కె.సాగర్, బి.రాజ్‌కుమార్, పీఎస్ నిఖిల్, అబ్దుల్ ఖలీమ్, ఎస్.రాంబాబు, టి.కోటేశ్వరరావు ఉన్నారు. అవార్డులు పొందిన ఉద్యోగలకు కమిషనర్ ఎస్.ప్రకాశరావు అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఉంగుటూరు: మానికొండలో శశిధ రూరల్ ఎంపవర్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీపీ, జెడ్పీ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. చదువులో ప్రోత్సహించడానికి పోటీలు దోహదపడతాయని వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ గోగినేని వెంకటేశ్వరరావు(బాబు) అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వర్ణలత, వైస్‌ఎంపీపీ కుసుమ, ఎంపీటీసీ ముత్తయ్య పాల్గొన్నారు.